# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శనివారం, 14 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 321 పేజీలు 08 వెల : 6/-


## మౌలిక వసతుల కల్పనలో

# ఖర్చుకు వెనకాడొద్దు

- సర్కారు బడుల్లోని విద్యార్థులకు గురుకులాల తరహా సదుపాయాలు
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- కొత్త పాఠశాలలు ప్రారంభించాలి
- విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం
- పిల్లలకు భాషా పరిజ్ఞానంతోపాటు నైపుణ్యాలు నేర్పించాలి
- ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులుండాలి
- విద్యాశాఖపై సీఎం సమీక్ష



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్య అందాలనీ, అందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శిక్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్యయమైనా వెనుకాడేది లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలున్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలను ప్రారంభిస్తున్నామని సీఎం వెల్లడించారు. నాణ్యమైన భోజనం, యూనిఫారాలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారనీ, సర్కారు బడుల్లోని విద్యార్థులకూ (డే స్కాలర్లకూ) ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు పున్ణ ప్రారంభమైన నేపథ్యంలో ఐసీసీసీలో విద్యాశాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సీఎం కోరారు. ఈ క్రమంలో బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు. విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతోపాటు నైపుణాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని కోరారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్‌లో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశముంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యాశాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకుని హెచ్ఎండీఏ, మున్సిపల్ లేఅవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలంటూ అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సిలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతోపాటు

మిగతా 8లో..



## 'ఫార్ములా-ఈ' కేసులో

# కేటీఆర్‌కు మళ్లీ నోటీసులు

**16న హాజరు కావాలన్న ఏసీబీ.. కొన్ని డాక్యుమెంట్లు ఇవ్వాలని సూచన**

**చార్జిషీటు దాఖలుకు ఏసీబీ కసరత్తు.. నోటీసుల పేరిట రేవంత్ నాటకాలు**

**దమ్ముంటే లైడిటెక్టర్‌కు నిలవాలి: కేటీఆర్**

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
ఫార్ములా-ఈ కారు కేసు విచారణలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరోసారి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న ఉదయం పది గంటలకు విచారణకు హాజరు కావాలని, కొన్ని డాక్యుమెంట్లను అందజేయాలని ఏసీబీ కోరినట్లు తెలిసింది. వాస్తవానికి ఈ కేసులో కేటీఆర్‌ను మరో సారి విచారణకు పిలవాలని నిర్ణయించిన ఏసీబీ అధికారులు.. గత నెలలోనే నోటీసు జారీ చేశారు. అయితే, ముందస్తు షెడ్యూల్ ప్రకారం తాను అమెరికా వెళ్తున్నానని వచ్చిన తర్వాత విచారణకు హాజరవుతానని కేటీఆర్ రాతపూర్వకంగా జవాబు ఇవ్వడంతో ఏసీబీ అధికారులు తాజాగా నోటీసులు జారీ చేశారు. హెచ్ఎండీఏ నుంచి యూకేలోని ఫార్ములా-ఈ ఆపరేషన్స్ సంస్థకు రూ.55కోట్ల చెల్లింపు వ్యవహారంలో మాజీ పురపాలకశాఖ కార్యదర్శి అర్వింద్‌కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిపై ఆరోపణలు రావడంతో ఏసీబీ అధికారులు పలుమార్లు విచారించారు. ఇందులో దాదాపు రూ.46కోట్లను బ్రిటిష్ పౌండ్ల రూపంలో చెల్లించడం రిజర్వ్‌బ్యాంక్ ఇండియా మార్గదర్శకాలకు విరుద్ధమని, దీని వల్ల హెచ్ఎండీఏ రూ.8కోట్ల జరిమానా చెల్లించాల్సి వచ్చిందని విచారణ అధికారులు గుర్తించారు. సచివాలయ బిజినెస్ నిబంధనల ఉల్లంఘనతోపాటు క్యాబినెట్ ఆమోదం లేకుండా నిధుల

మిగతా 8లో..



## అణు ఒప్పందం చేసుకోకపోతే

# పెను విధ్వంసం తప్పదు

మరింత జాప్యం చేయకుండా తక్షణమే అణుఒప్పందం కుదుర్చుకోవాలని ఇరాన్ కు అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ బెదిరింపుతో కూడిన హెచ్చరిక చేశారు. ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఇరాన్ అణుశక్తి కేంద్రాలపై దాడులకు తెగబడి, సీనియర్ సైనికాధికారులను, శాస్త్రవేత్తలను హతమార్చిన కొద్ది గంటలలోనే ట్రంప్ ఇరాన్ కు ఈ హెచ్చరిక చేశారు. ఇజ్రాయెల్ దాడులు, ప్రతీకారంగా ఇరాన్ డ్రోన్ ల దాడులతో పశ్చిమాసియాలో మళ్లీ తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. ఇరాన్ తక్షణమే అణు ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు అంగీకరించని పక్షంలో ఈ సారిదాడులు మరింత ఉధృతంగా సాగుతాయని ట్రంప్ స్పష్టం చేశారు. ఒప్పందం కుదుర్చుకునేందుకు ఇరాన్ కు తాను మళ్లీ ఛాన్స్ మీద ఛాన్స్ ఇస్తున్నానని అని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ట్రూత్ లో తెలిపారు.ఇపాన్ ఇప్పటికే చాలా ఆలస్యం చేసింది, చాలా విధ్వంసం జరిగింది. ఇక తొందరపడి వారు అణు ఒప్పందం కుదుర్చుకునేందుకు ముందుకు రావాలి లేని పక్షంలో ఈసారి దాడులు వారు ఊహించనంత తీవ్రాతితీవ్రంగా ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు. ఇప్పటికీ వారికి అవకాశం ఉందని ఆయన అన్నారు.ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖుమేనీ ఇజ్రాయెల్ కు కఠిన శిక్ష విధిస్తామని తీవ్ర హెచ్చరిక జారీ చేసిన తర్వాత ట్రంప్ ఈ విధమైన హెచ్చరిక చేశారు. ఇజ్రాయెల్ సైనిక విమానాలు, క్షిపణులతో ఇరాన్ అణుశక్తి కేంద్రాలు, యురేనియం శుద్ధి కేంద్రాలపై జరిపిన దాడిలో ఇరాన్ ఆర్మీచీఫ్ మొహమ్మద్ బాఘేరి, రెవల్యూషనరీ గార్డ్ కమాండర్ -ఇన్ చీఫ్ హుస్సేన్ సలామి తో పాటు ఆరుగురు అణు శాస్త్రవేత్తలు చనిపోయారు.ఇజ్రాయెల్ దాదాపు 200 ఫైటర్ జెట్ లను వినియోగించడంతో పాటు, ఇరాన్ తన అణుశక్తి కార్యకలాపాలకు స్వస్తి చెప్పని పక్షంలో తమ దాడులు మున్ముందు కూడా కొనసాగుతాయని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు హెచ్చరించారు. ఇరాన్ అణాయుధ కార్యక్రమం విషయంలో తక్షణం స్పందించాలని ఐక్యరాజ్యసమితిని కోరుతూ, ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి ఓ లేఖ రాశారు. ఇదిలా ఉండగా, ఇజ్రాయెల్ ఇరాన్ పై జరుపుతున్న దాడులతో తమకు సంబంధం లేదని,, తమ పాత్ర కూడా లేదని అమెరికా ప్రెసిడెంట్ తెలిపారు. అయితే ఈ పరిణామాలు తనకు తెలుసునని ఫాక్స్ న్యూస్ కు వివరించారు.

# ఉద్యోగులకు 3.64 శాతం డీఏ పెంపు

**ప్రభుత్వ ఉత్తర్వులు జారీ**



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు 3.64 శాతం డీఏ పెంచింది. ప్రస్తుతం ఉన్న 26.39 శాతం డీఏను 30.03 శాతానికి పెంచారు. ఈ మేరకు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన డీఏ 2023 జనవరి 1 నుంచి వర్తిస్తుంది. పెరిగిన డీఏను ఉద్యోగులకు వచ్చే నెల (జులై)1 నుంచి చెల్లిస్తారు. అయితే 2023 జనవరి ఒకటి నుంచి 2025 మే 31 వరకు పెరిగిన డీఏ బకాయిలను ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాలో జమ చేస్తారు. ఉద్యోగులకు రెండు డీఏలు ఇవ్వాలని ఇటీవల ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఒక డీఏను మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. మరో డీఏను ఆరు నెలల తర్వాత ఇస్తామని ప్రభుత్వం ప్రక టించిన విషయం తెలిసిందే.

# ఇళ్ల పేరిట ఇసుకను అమ్ముకున్నారు

**తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి**



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చి పట్టించుకోలేదని, ఇళ్ల పేరుతో ఇసుకను అమ్ముకున్నారని మంత్రి సీతక్క ఆరోపించారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి పేదవాడి సొంతింటి కలను సాకారం చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గానికి సంవత్సరానికి వేయి ఇళ్లు నిర్మించి ఇచ్చినా పదేళ్లలో పేదలకు 10 వేల ఇళ్లు ఉండేవన్నారు. నేడు వేలాదిగా ప్రజలు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు. కాగా, రం రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వస్తుందని మంత్రి సీతక్క అన్నట్లు సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు వాస్తవం కాదని మంత్రి కార్యాయం ఒక ప్రకటనలో తెలిపింది. సీతక్క అలాంటి వ్యాఖ్యలు చేయలేదని, వారం పది రోజుల్లో పంచాయతీ ఎన్నికలపై ఒక స్పష్టత వస్తుందని మాత్రమే చెప్పారని అందులో పేర్కొన్నారు.

# 25లోగా 'రైతు భరోసా' జమ



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**
రాష్ట్రంలోని రైతులందరికీ ఈనెల 25వ తేదీలోగా రైతు భరోసా సాయాన్ని జమ చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. నా ట్లకు ముందే వ్యవసాయ పెట్టుబడికి ఉపయోగపడే విధంగా భరో సా నిధులను జమ చేస్తామన్నారు. శుక్రవారం మంత్రి జిల్లాలోని రఘునాథపాలెం మండలంలో పాత్రికేయులతో మాట్లాడుతూ.. రైతు భరోసాను భూ కమతాల ప్రకారం మూడు రకాలుగా అందజేస్తామని అన్నారు. 10 ఎకరాల లోపు రైతులు 98.9 శాతం ఉం డగా, ఐదు ఎకరాల లోపు రైతులు 87.5 శాతం ఉన్నారని అన్నా రు. సీసిలింగ్ ల్యాండ్ సమయంలో మూడు కమతాలు అంటే 54 ఎకరాలు, 27 ఎకరాలు, 18 ఎకరాలుగా విభజించారని, దాని ప్ర కారమే సాయం అందుతుందని అన్నారు. తొలి విడతగా ప్రతి రైతు కి రూ.ఆరు వేల చొప్పున సాయం చేస్తామన్నారు. వ్యవసాయ కూ లీలకు, భూమిలేని వారికి కూడా ఇందిరమ్మ అభయ హస్తం కింద త్వరలోనే జమ చేస్తామని తెలిపారు. గత సీజన్‌లో రైతుల సంక్షే మం కోసం రూ.36 వేల కోట్ల నిధులను ఖర్చు చేశామన్నారు. రైతు లు రైతు భరోసా కంటే వరి పంట బోనస్‌నే అధికంగా కోరుకుంటున్నారని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ ఏడాది ఆరు రకాల సన్న రకాల వంగడాలను ఇతర దేశాల నుంచి కొనుగోలు చేశామని, త్వరలో వాటి వివరాలను వెల్లడిస్తామని అన్నారు.

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# భూ 'భారతి'తో రైతుల సమస్యలకు పరిష్కారం

**రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ**

**మండల తాసిల్దార్ ఆకుల సత్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల అన్నింటికీ పరిష్కారం లభిస్తుందని మండల తహసిల్దార్ ఆకుల సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం ఉత్తునూరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల ఉద్దేశించి మాట్లాడారు. రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఇందు కోసం ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి నూతన చట్టాన్ని రూపొందించిద న్నారు. దీని ద్వారా దాదాపుగా భూ సమస్యలన్నింటికీ పరిష్కారం లభిస్తుందన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ఫిర్యాదులను, వినతులను రైతుల నుండి స్వీకరించామని, సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి బడి-అభివృద్ధిల ఒడి..

**అంగన్వాడీ సూపర్వైజర్ బత్తిని రమాదేవి**

**వరంగల్,జూన్13,టైమ్స్ ఆఫ్ వార్త:** అంగన్వాడీ బడి-అభివృద్ధిల ఒడి అని సూపర్వైజర్ బత్తిని రమాదేవి అన్నారు. శుక్రవారం ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ 41 డివిజన్ ఉర్సు హరిజనవాడ టు అంగన్వాడి కేంద్రం నందు అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమమును సూపర్వైజర్ బత్తిని రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ, జిల్లా సంక్షేమశాఖ అధికారి రాజమణి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పోశాల పద్మ మాట్లాడుతూ... తల్లి, పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వము ఎంతో ఖర్చు చేస్తుందని, అంగన్వాడీ టీచర్లు ఆటపాటల విద్యలతో పాటు, పౌష్టికాహారం కూడా పిల్లలకు అందిస్తున్నారని తెలిపారు. జిల్లా సంక్షేమశాఖ అధికారిని మాట్లాడుతూ... మూడు నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరినీ అంగన్వాడికి పంపించవలసిందిగా తల్లిదండ్రులను కోరుతూ అంగన్వాడీ కేంద్రంలో పిల్లల పోషణ ఆరోగ్యం విద్య అందించడంలో అంగన్వాడి టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. సిడిపిఓ విద్య మాట్లాడుతూ...పిల్లలలో సమగ్ర అభివృద్ధి సాధించటమే లక్ష్యంగా అంగన్వాడీ టీచర్లు పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అంగన్వాడి నుంచి వెళ్లే పిల్లలకు అంగన్వాడి సర్టిఫికెట్స్ ను కార్పొరేటర్ జిల్లా సంక్షేమశాఖ అధికారులు సిడిపిఓ చేతులమీదుగా పిల్లలకు అందించారు. అనంతరం అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎల్. ఎం.సి. సభ్యులు, అంగన్వాడి టీచర్లు సుజాత, జయ, మమత, స్వర్ణలత, శాంతకుమారి, ప్రమీల, ఏ.ఎన్.ఎం. శారద, ఆశాలు, అంగన్వాడి ఆయాలు, తల్లులు, పిల్లలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలి : మండల విద్యాశాఖ అధికారి రమణయ్య

**ఎమ్ఈఓ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం**

టైమ్స్ ఆఫ్ వార్త -ముదిగొండ

విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతియేటా నిర్వహించే ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమాన్ని 2025 26 విద్యా సంవత్సరానికి ఈ నెల జూన్ 6 - 19వ తేదీ వరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వ ఆదేశాలతో నిర్వహిస్తున్నట్లు ముదిగొండ మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల రమణయ్య తెలిపారు. అందులో భాగంగా ఎడవల్లి మండల ప్రాథమిక ప్రైమరీ పాఠశాలలో అర్చకుల చేతుల మీదుగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి రమణయ్య మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య పెంచేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 6 వ తేది మొదటి రోజున అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గ్రామసభలు నిర్వహించినట్లు ఈ గ్రామ సభలకు విద్యార్థుల తల్లిదండ్రులతో పాటుగా గ్రామ ప్రజలను ఆహ్వానించి విద్యార్థుల సంఖ్య పెంపునకై వారి నుండి సలహాలు, సూచనలు తీసుకుంటూ ముందుకు వెళ్ళాలని ఉపాధ్యాయ, ఉపాధ్యాయులను కోరారు. సర్కారు బడుల్లోని వసతులు, నాణ్యమైన బోధనను ప్రజలకు వివరించనున్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీలు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ఇంగ్లీష్ మీడియం విద్యా అభివృద్ధికై కాంకణం కట్టుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు..**

**ప్రవేట్ పాఠశాలకు దిటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యాబోధన..**

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందించడం సాధ్యమవుతుందని ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలం గౌరారం కలాన్ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గౌరారం కలాన్ గ్రామ వ్యాప్తంగా బడి బాట కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా విద్యాశాఖ రూపొందించిన బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ,పాల్గొని ఇంటింటికీ వెళ్లి బడికి వెళ్లే పిల్లల సంఖ్య తెలుసుకుంటూ, స్కూల్‌కు వెళ్లని పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ, బాల కార్మిక నిర్మూలనకై కృషి చేస్తున్నారు. ప్రతి రోజు ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు అవగాహనా ర్యాలీని, అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సర్కార్ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన, విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం, డిజిటల్ స్మార్ట్ బోర్డ్, నాణ్యమైన విద్యా బోధన అందిస్తున్నామని వారి తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. జూన్ 19 వరకు కొనసాగనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి స్కాలర్షిప్ సౌకర్యం సైతం ఉందని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదవాలని గౌరారం కలాన్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం పలువురికి సంతృప్తిని కలిగించిందని గ్రామస్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయుడు రాములు, టీచర్ సరిత, ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య, విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు

# ముత్తారం గ్రామ పంచాయితీ బిల్డింగ్ పనులను పరిశీలించిన తహశీల్దార్

టైమ్స్ ఆఫ్ వార్త -ముదిగొండ



ముదిగొండ మండల పరిధిలోని ముత్తారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ద్వారా 20 లక్షల నిధులతో మంజూరై నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులను శుక్రవారం తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఇప్పటివరకు 20 శాతం నిర్మాణం పనులు పూర్తయ్యాయని స్పెషల్ ఆఫీసర్ వివరించారు. మిగతా 80 శాతం నిర్మాణం పనులు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా,స్పెషల్ ఆఫీసర్ పెద్ద రాంబాబు,సెక్రటరీ గౌతమి,మల్లెల అజయ్, మాజీ సర్పంచ్ తాళ్ళ నాగయ్య, లంజపల్లి బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ





టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఎన్ సి డి నాన్ కమ్యూనికేబుల్ డిసజ్ ప్రోగ్రాం జిల్లా ఆఫీసర్ డాక్టర్ రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఫార్మసీ ల్యాబ్ మరియు వాక్సిన్ రూమ్ లను రికార్డు లను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమం లలో మండల వైద్యాధికారి వేముల స్రవంతి, సూపర్వైజర్ దానయ్య, డా సాయి ప్రియాంక, స్టాఫ్ నర్స్ ఉదయ శ్రీ,అనూష, ఫార్మసిస్టు. రాధాలత, ఏఎన్ఎం శ్రావణి ల్యాబ్ టెక్నీషియన్ నాగరాజు పాల్గొన్నారు.

# వయోజన విద్యలో భాగంగా అమ్మకు అక్షరబ్యాసాం : డిఇఓ రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని పోతంగల్ కుర్దు గ్రామంలో శుక్రవారం రోజు వయోజన విద్యాశాఖ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సమన్వయంతో వయోజన విద్యలో భాగంగా అక్షర బ్యాస కార్యక్రమం నిర్వహించినట్లు డిఈఓ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సురేందర్, ఏ.పీ డి మురళీకృష్ణ, డీపీఎం సుధాకర్, జిల్లా వయోజన విద్య కోఆర్డినేటర్, ఏపిఎం, ఎం స్, వి. ఓ అధ్యక్షురాలు, సంఘం సభ్యులు, సిసి, వి.వో.ఏ విద్యార్థినుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యలు పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు

**డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ**

టైమ్స్ ఆఫ్ వార్త - ముదిగొండ



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకురావడంతో ముదిగొండ మండలంలో అన్ని గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు తహసీల్దార్ సునీతా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అదే విధంగా ప్రతిరోజు నిర్వహిస్తున్న క్రమంలో భాగంగా శుక్రవారం ముదిగొండ మండల పరిధిలోని వల్లభి, ముత్తారం గ్రామాలలో ముదిగొండ తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వల్లభి రెవిన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మీ మాట్లాడుతూ...అన్ని గ్రామాలలో రైతులకు భూభారతి పై అవగాహన కల్పించడం కొరకు ప్రతిరోజు గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులో రైతులకు భూ సమస్యలు ఉంటే నేరుగా మా దృష్టికి తీసుకొస్తే సమస్యకు పరిష్కారం చూపుతామని తహశీల్దార్ కార్యాలయంలో భూ భారతి కి సంబంధించిన దరఖాస్తులు హెల్ప్ డెస్క్ లో కూడా ఇవ్వవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వహీదా సుల్తానా,జూనియర్ అసిస్టెంట్లు జాన్ పాషా, రమాదేవి, రఫీ, అబ్బాస్,జ్యోతి రవీంద్ర, నాగుల్ మీరా,ఆపరేటర్ ప్రవీణ్ రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వేశారు.. డ్రైనేజీ ఎప్పుడు కడతారు!

**దారి లేక కాలనీ అంతా బురదమయం**

**చర్యలు చేపట్టకపోతే ప్రమాదమే**

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి





గాంధారి మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న శ్రీరామ్ నగర్ కాలనీలో మురుగునీరు బురదతో నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాకపోకల సౌకర్యం కొరకు రోడ్డు వేశారు డ్రైనేజీ ఎప్పుడు కడతారు సారు' అంటూ కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. 'ఎస్ మార్ట్' పక్కన ఉన్న ఈ కాలనీలో రోడ్డు నిర్మాణం పూర్తయినా, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా విస్మరించారు అధికారులు. ఫలితంగా, వర్షాకాలంలో కాలనీ మొత్తం నీటితో నిండి, బురదమయంగా మారుతోంది. "ఇంటి నుంచి బయటకు రావాలంటేనే భయమేస్తోంది," అని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిలిచిపోయిన మురుగునీటి కారణంగా దోమల బెడద పెరిగి, డెంగ్యూ, మలేరియా వంటి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. పక్కా రోడ్డు వేసినా, దానితో పాటు డ్రైనేజీ కాలువలు నిర్మించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని శ్రీరామ్ నగర్ కాలనీ ప్రజలు మండిపడుతున్నారు. తక్షణమే డ్రైనేజీ నిర్మాణం చేపట్టి తమ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
14-06-2025
3

## అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు

### ఎఫ్ఆర్ఓ వాసుదేవ్



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి/ఎల్లారెడ్డి

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు నాగిరెడ్డిపేట్ రేంజ్ అధికారి వాసుదేవ్ అటవీ శాఖ గురించి బహిరంగ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. నాగిరెడ్డి పేట్ రేంజ్ పరిధిలోని అటవీ చట్టాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఆక్రమంగా అడవిలోకి ప్రవేశించడం, చెట్లను కొమ్మలను నరకటం, అటవీ భూమిని చదును చేయడం, అటవీ భూమిని దున్నటం, అటవీలో ఊటబావులు, బోరువావులు తవ్వటం, అటవీలో అక్రమ నిర్మాణాలు చేపట్టటం, అటవిలో దారులు నిర్మించటం, అడవిలో అగ్నిపెట్టడం, అటవీ సరిహద్దులు కందకాలు చెరిపేయటం, అటవీ నుండి ఇసుక మొరం రాళ్లు సేకరించటం, వన్యప్రాణులను వేటాడడం, అటవీలో వ్యర్థాలను వేయటం ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయటమే కాకుండా వారు అటవీ నేరంలో ఉపయోగించిన ట్రాక్టర్ లారీ జెసిబి ఆటో బైక్ వంటి వాహనాలను మరియు వస్తువులను జప్తు చేసి ప్రభుత్వపరము చేయబడునని ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా అడవులు సరస్సులు నదులు మరియు వన్యప్రాణులతో సహజ పర్యావరణాన్ని రక్షించడం మరియు మెరుగుపరచడం ప్రతిభారత పౌరుని బాధ్యత అని ఆయన చెప్పారు

# మొహర్రంకు నిధులు విడుదల చేయాలి

### కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పైసా నిధులివ్వలేదు

### మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

షియా ముస్లింలకు అత్యంత పవిత్ర మైన మొహర్రం కు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో శుక్రవారం ఫోన్ లో మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం 2023లో మొహర్రం నిర్వహణకు నిధులు విడుదల చేసిందని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పైసా కూడా నిధులు ఇవ్వలేదని తెలిపారు. మొహర్రం కు ఏనుగుపై ఊరేగింపు తీయడం షియా ముస్లింల సంప్రదాయమని గుర్తు చేశారు. 2024లో ఏనుగుపై ఊరేగింపు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని, ఇది షియా ముస్లింల మనసులను గాయపరిచిందని వివరించారు. ప్రభుత్వం ఈసారి ఇలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం ఎంత వైభవంగా, సంప్రదాయ బద్ధంగా మొహర్రం ను నిర్వహించిందో కాంగ్రెస్ ప్రభుత్వం అంతే వైభవంగా మొహర్రం నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందిస్తూ నిధుల విడుదల అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, మొహర్రం ను సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చారని కవిత తెలిపారు.

## పాఠశాల పరిశుభ్రతకు కృషి చేద్దాం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



పాఠశాల పరిస్థితి అందరం కలిసి మెలిసి కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి ఎస్ రామారావు పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతకాని నందు నిర్వహించిన స్కావెంజర్ల సమావేశంలో మాట్లాడుతూ సమయాన్ని తప్పనిసరిగా పాటించాలని, మరుగుదొడ్ల పరిశుభ్రతతో పాటు పాఠశాలలో ఉన్న చెట్లకు నీటిని అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిఆర్పిలు, ఎమ్మార్సీ సిబ్బంది ,వివిధ పాఠశాలల స్కావెంజర్లు పాల్గొన్నారు.

## బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ..



టైమ్స్ ఆఫ్ వార్త- బోనకల్

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్ సి డి నాన్ కమ్యూనికేబుల్ డిసజ్ ప్రోగ్రాం జిల్లా ఆఫీసర్ డాక్టర్ రామారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు ఫార్మసీ ల్యాబ్ మరియు వాక్సిన్ రూమ్ లను రికార్డు లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లలో మండల వైద్యాధికారి వేముల స్రవంతి, సూపర్వైజర్ దానయ్య, డా సాయి ప్రియాంక, స్టాఫ్ నర్స్ ఉదయ శ్రీ,అనూష, ఫార్మసిస్టు. రాధాలత, ఏఎన్ఎం శ్రావణి ల్యాబ్ టెక్నీషియన్ నాగరాజు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

### మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



బోనకల్ మండలంలోని అన్ని ప్రైవేట్ యాజమాన్య పాఠశాలల ప్రిన్సిపాల్స్ కు, యాజమాన్యం కు మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య పలు సూచనలు చేశారు. ప్రైవేట్ పాఠశాలలు నడుపుతున్న యాజమాన్యం వారు విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేయవద్దు ప్రభుత్వం వారు టెస్ట్ బుక్స్ లభించే షాపులు గుర్తించినది. వాటి అనుగుణమైన రేట్లు ప్రకారం పిల్లల తల్లిదండ్రులు టెస్ట్ బుక్స్ కొనుగోలు చేయవచ్చు పుస్తకాల రూపేనా అధికంగా ఫీజులు వసూలు చేయవద్దుఅడ్మిషన్ టైంలో ఏ తరగతి వారికి ఎంత ఫీజులు నోటీస్ బోర్డ్ లో ఉంచాలి బస్సులు కండిషన్ గా ఉండాలి లైసెన్స్ విధానంలో ఆర్. టి ఓ పర్మిషన్, ఫిట్నెస్ సర్టిఫికెట్ ఉండాలి ఫైర్ సర్టిఫికేట్ పొల్యూషన్ సర్టిఫికెట్స్ విజిట్ అధికారుల సమయంలో అందు బాటులో ఉంచాలి. అర్హత కలిగిన ఉపాధ్యాయులను మాత్రమే బోధనలు ఉపయోగించాలి ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా లేని పాఠశాలలపై శాఖ పరమైన చర్యలు తీసుకొని బడుగు విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేయించాలి ప్రభుత్వం అనేక రకాల సౌకర్యాలు విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. నిబంధనలు పాటించని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని మమ్మద్ నగర్ మండల కేంద్రం లో ముఖ్దుంపూర్, గిర్నీతండా, దూప్ సింగ్ తండా, గ్రామంలో లో భూ సమస్యలు కొరకు ధరకస్తులు అందజేయాలి అని ఏఎంసి చేర్మెన్ మనోజ్ కుమార్, మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సవాయి సింగ్ ఆదేశాల తో రాష్ట్ర ప్రభుత్వం రైతుల కొరకు రైతన్న సమస్యల కొరకు ప్రారంభించిన భూ - భారతి పథకాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి అని మమ్మద్ నగర్ మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుసంతోష్ రాథోడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయిని హరిన్,మహ్మద్ నగర్ మండల ప్రజలకు, అలాగే ఆసంపల్లి గ్రామ ప్రజలకు రైతు సదస్సులో తెలియజేశారు. భూ భారతి రెవెన్యూ సదస్సు అందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల రెవెన్యూ అధికారి సవాయి సింగ్ అన్నారు. ఆసంపల్లిలో నిర్వహించిన దరఖాస్తులను స్వీకరించారు .రైతు సదస్సులను భూ భారతి భూ హక్కు రికార్డులు 2025 కార్యక్రమంలో శుక్రవారం నాడు గ్రామపంచాయతీలో భూ భారతి బు హక్కుల రికార్డు - 2025 ఆర్ ఓ ఆర్ చట్టం, రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్, బలరాం,గ్రామ అధ్యక్షులు, అజేయ్, రాములు జగ్మాల్,మోటిలాల్, ఉప అధ్యక్షులు మెయిన్ కిష్టయ్య, అతిక్, కిష్టయా కిష్ట రెడ్డి గగంగారం, డాన్సింగ్, సురేష్ తో పాటు తదితరులు, పాల్గొన్నారు.

## ఎంపీపీఎస్ గర్ల్స్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

### యూనిఫామ్ పంపిణీ : డి ఇ ఓ రాజు

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని ఎం.పీ.పీ.ఎస్ గర్ల్స్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఈఓ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీహరి, ఏఎంఓ వేణు శర్మ, సిహెచ్ఎం వెంకటేశ్వర్ గౌడ్, పాఠశాల హెడ్మాస్టర్ భవాని,సి.ఆర్.పి.లు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులను తనిఖీ చేసిన ఎంవిఐ కవిత

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గంలో శుక్రవారం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కవిత ఆధ్వర్యంలో స్కూల్ బస్సులు తనిఖీ నిర్వహించారు. బిచ్కుంద, పిట్లం, జుక్కల్ మండలాల్లో తనిఖీలు చేసినట్లు ఏఎంవీఐ కవిత తెలిపారు. స్కూల్ బస్సులకు ఫిట్ నెస్ తప్పకుండా ఉంచాలని ఎలాంటి అనుమతి లేకుండా స్కూల్ బస్సులు నడిపే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కవిత స్పష్టం చేశారు. కానిస్టేబుల్ మోయిన్ పాల్గొన్నారు.

## రైతులు సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు : డిప్యూటీ తహసీల్దార్ రోజా



టైమ్స్ ఆఫ్ వార్త - భిక్కనూర్


బిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో శుక్రవారం డిప్యూటీ ఎమ్మార్వో ఆధ్వర్యంలో రైతుల భూముల సమస్యల పరిష్కారం కోసం రైతు సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ రోజా తెలిపారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సదస్సులు లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ జిల్లా కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో లక్ష్మి,సీనియర్ అసిస్టెంట్ నజీముద్దీన్, జూనియర్ అసిస్టెంట్ ఉన్నత పరమాత్మ గౌడ్, రాజు, ఆర్ రాజు, రికార్డ్ అసిస్టెంట్ బాలరాజ్, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## బోర్లంలో ఏకరూపదుస్తులు, నోట్ పుస్తకాలు అందజేత..

### బోర్లం గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యురాలు పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జడ్పీహెచ్ఎస్ బోర్లంలో స్కూల్ రీఓపెనింగ్ తర్వాత ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని,విద్యార్థులకు స్కూల్ నోట్బుక్, యూనిఫార్మ్ లను శుక్రవారం బొర్లం గ్రామం మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పెద్ద పట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. విద్యార్థులు క్రమం తప్పకుండా స్కూల్కు హాజరై ఉత్తీర్ణ శాతాన్ని పెంచాలని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందజేయాలని ఆమె అధ్యాపక బృందాన్ని కోరడం జరిగింది. స్కూల్ డెవలప్మెంట్ విషయంలో తాను ఎల్లవేళలా అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ బోర్లం హెచ్ఎం వెంకటరమణ సార్, బొర్లం మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్నె విట్టల్ , పద్మ శ్రీనివాస్ సార్, సరిత మేడం, నరసింహచారి సార్, ఆనంద్ కుమార్ సార్, రాజ్ కుమార్ సార్, హమీద్ సార్, రత్నయ్య సార్, తేజ మేడం,గంగాధర్ సార్, తదితరులు, పాల్గొన్నారు.



## మెయిన్ రోడ్ డ్రైనేజీ పనితీరును పరిశీలించిన ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో మెయిన్ రోడ్డు డ్రైనేజీ పనిని శుక్రవారం పరిశీలించిన రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు. ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డుపై నీళ్లు భారీగా నిలువ ఉండడంతో విషయాన్ని గమనించిన కాసుల బాలరాజు బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుతో కలిసి మెయిన్ రోడ్ డ్రైనేజీ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. డ్రైనేజీలో చెత్త,చెదారం, పేరుకుపోవడంతో నీళ్లు నిలువ ఉందని గమనించిన అధికారులు వెంటనే స్పందించి క్రేన్ ద్వారా డ్రైనేజీలోని చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. మెయిన్ రోడ్ పొడవున నీళ్లు నిలువ ఉండకుండా అవసరమాకు తగు జాగ్రత్తలు, చర్యలు చేపట్టాలని కమిషనర్ శ్రీహరి రాజును ఆదేశించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎజాజ్, బాబా, గౌస్, తదితరులున్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా డా.గిరిజా షెట్కార్

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఏ ఐ సి సి, నేషనల్ స్పోక్ పర్సన్ డాక్టర్ గిరిజా షెట్కార్ ని ఏఐసీసీ నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ సందర్భంగా మాజీ టీపీసీసీ కార్యదర్శి అబ్దుల్ అహ్మద్ వారిని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భగా అబ్దుల్ అహ్మద్ మాట్లాడుతూ గిరిజా షెట్కార్ జాతీయ సామాజిక మాధ్యమాలలో, జాతీయ ప్రసార సాధనాలలో ప్రత్యర్థి పార్టీలపై వారి అసత్య ప్రచారాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ముచ్చెమటలు పట్టిస్తూ.. రాహుల్ గాంధీ టీమ్ లో సభ్యులుగా ఉన్నారన్నారు. అయితే గిరిజా షెట్కార్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ కూతురని, వృత్తి పట్ల చిన్న పిల్లల డాక్టర్ అని, ఎక్కువ సమయం తన తండ్రి గారైన సురేష్ కుమార్ షెట్కార్ అడుగు జాడల్లో నడుస్తూ చాలా మందికి తన వంతు ఆర్థిక, ఉచిత వైద్య సహాయం అందిస్తున్నారన్నారు. వారు పార్టీకి, సమాజానికి చేస్తున్నటువంటి సేవలను గుర్తించిన అధిష్టానం ఆమెను టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించిడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియచేసారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 14-06-2025


# వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ హనుమంత్ రెడ్డికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్. వి. హనుమంత్ రెడ్డి వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎన్నికైన సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈనెల 7న న్యూఢిల్లీలో జరిగిన వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎన్నికలో హనుమంత్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ గా పోటీ చేసి గెలుపొంది జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఆర్మూర్ లోని కాంతి హై స్కూల్ లో జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు.

### సహకరించిన జిల్లా రాష్ట్ర బాధ్యులకు ధన్యవాదాలు.. హనుమంత్ రెడ్డి

ఈ సందర్భంగా ఎన్. వి. హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైనందుకు ఆనందంగా ఉందని, మొదటగా సహాయ సహకారాలు అందించిన నిజామాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సభ్యులకు, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మన భారత దేశంలో వాలీబాల్ క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జక్రాన్ పల్లి మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ హనుమంత్ రెడ్డి వాలీబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నిక కావడం తెలంగాణ రాష్ట్రానికి, ముఖ్యంగా ఆర్మూర్ ప్రాంతానికి గర్వకారణం అన్నారు. రోటరీ ద్వారా సేవలందిస్తూనే క్రీడరంగంలోనూ ఉన్నత హోదాలను సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు కాంతి గంగారెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. మధుసూదన్ రెడ్డి,జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. మల్లేష్ గౌడ్, కార్యనిర్వాక కార్యదర్శి పవన్ కుమార్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి జైడి రాజ్ కుమార్, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, కాంతి హై స్కూల్ డైరెక్టర్ శశాంక్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సంఘ సభ్యులు సురేష్, మధు, భూపతి, శ్రీనివాస్, ఆనంద్, యాదగిరి, రాజేష్, నవీన్, బాలు, అనిల్, సాయిలు, గంగాధర్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.



## లింగంపల్లిలో కుక్కల స్వైరవిహారం



టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

సదాశినగర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో కుక్కల స్వైరవిహారం చేస్తున్నాయి. గ్రామంలో విధుల్లో జనవాసల మధ్య విచ్చలవిడిగా తిరగడంతో పలువురు కుక్కల కాటు గురి అవుతున్నారు. కుక్కల బెడద లేకుండా గ్రామ పంచాయతీ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

### కె నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతురాజు వెంకన్న)



14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ కోరారు. ఈ సందర్భంగా ఎస్పి గారు మాట్లాడుతూ ఈ నెల 14న శనివారం రోజున జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో, క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, డ్రంకన్ డ్రైవ్ కేసులు, మోటారు ట్రాన్స్పోర్ట్ రోడ్డు నిభందనలు ఉల్లంఘన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృదా చేసుకోవద్దన్నారు. న్యాయశాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు సంభందిత పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని ఎస్పి అన్నారు.

## పెద్ద మల్లారెడ్డి ఎంపీపీఎస్ పాఠశాలలో అక్షరాభ్యాసం

టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూరు



మండలంలోని పెద్ద మల్లారెడ్డి ఎంపీపీ ఎస్ పాఠశాలలో కొత్తగా చేరిన విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక బాల బాలికలు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, నాణ్యమైన ఉచిత విద్యతో పాటు పాఠ్యపుస్తకాలు, ఉచిత మధ్యాహ్న భోజనం అందించబడతాయని ఆయన తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో 35 మంది విద్యార్థులను పాఠశాలలో నమోదు చేసినందుకు ప్రధానోపాధ్యాయురాలును, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న దేవి, ఎఫ్ఎసి మమత, ఉపాధ్యాయులు స్వామి,సిద్ధ రాములు, కుమార్,శ్రీలత పాల్గొన్నారు.

## మత్కపల్లి నామవరంలో ఎమ్మార్పీఎస్ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త – చింతకాని



చింతకాని మండలం, మత్కపల్లి నామవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశాన్ని గ్రామ అధ్యక్షుడు జిల్లపల్లి మధు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర మాదిగ మాట్లాడుతూ.. భవిష్యత్తులో కృష్ణ మాదిగకి మించిన గొప్ప నాయకుడు మన జాతికి ఇంకెవరూ లేరని, మన జాతి బిడ్డల భవిష్యత్తు కోసం 30 ఏళ్ల తన జీవితాన్ని దారపోసారని, తన జాతి జీవిత లక్ష్యమైన వర్గీకరణ సాధించి పెట్టారని గుర్తు చేశారు. జూలై 7న జరగబోయే ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం , కృష్ణ మాదిగ పుట్టినరోజును పెద్ద ఎత్తున నిర్వహించాలని కోరారు. భవిష్యత్తులో కృష్ణమాదిగ ఇచ్చే ప్రతి పిలుపుకు నామవరం నుంచి పెద్ద ఎత్తున జాతబిడ్డలు కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వేల్పుల హరికృష్ణ, వేల్పుల నాగుల మేర, గ్రామ నాయకులు వేల్పుల లింగయ్య, దర్శ కొండలు, సంపంగలు జయరాజు, జిల్లపల్లి గోపి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రావినూతల సబ్ స్టేషన్ పరిదిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం..

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండల పరిధిలోని నేడు రావినూతల సబ్ స్టేషన్ లో ఉదయం 08 గంటల నుండి 11 గంటల వరకు సబ్స్టేషన్ మరమ్మత్తుల నిర్వహణ ఉన్నందువల్లన. సబ్స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ శాఖ వారికి సహకరించగలనీ. విద్యుత్ శాఖ ఏఈ. టీ.మనోహర్ తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసాలు...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చిందని జాన్కంపేట కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ జోన్స్ పేర్కొన్నారు.'బడిబాట' కార్యక్రమం కింద శుక్రవారం ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ఆయా పాఠశాలల హెడ్‌మాస్టర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమం సందర్భంగా,కొత్తగా చేరిన విద్యార్థులకు అక్షరాలు దిద్దించి, వారికి కొత్త పాఠ్యపుస్తకాలు మరియు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు హెడ్‌మాస్టర్లు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి మరియు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం విద్యా ప్రమాణాలలో అనేక మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. దీనిలో భాగంగానే విద్యా సంవత్సరం ప్రారంభంలో 'బడిబాట' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే, విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యంతో పాటు పౌష్టికాహార మెనూను ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల దృష్టిని ప్రభుత్వ పాఠశాలల వైపు మళ్లించారని వారు అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను ఏర్పాటు చేసి, కార్పొరేట్ స్థాయి విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని వారు స్పష్టం చేశారు. జానకంపేట్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జాన్కంపేట కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ జోన్స్ స్వయంగా సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాలల హెడ్‌మాస్టర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

### స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్



నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా టి. వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం 4.45 గంటల సమయంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న జిల్లా పాలనాధికారికి అదనపు కలెక్టర్లు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులతో భేటీ అయ్యి జిల్లా స్థితిగతులు, స్థానిక పరిస్థితుల గురించి వారితో చర్చించారు. అంతకుముందు కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఆయన ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అదనపు కలెక్టర్లతో పాటు ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

## ఆళ్లపాడులో సర్వే నిర్వహించిన విద్యుత్ సబ్ ఇంజనీర్ హరిప్రవీణ్

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన రైతు మరీదు వేణు, విద్యుత్ కనెక్షన్ కోసం డిడి కట్టినా కానీ తనకు విద్యుత్ అధికారులు కనెక్షన్ ఇవ్వలేదని ఇటీవల మండల కేంద్రంలోని జరిగిన విద్యుత్ వినియోగదారుల సదస్సులో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది ఇట్టి ఫిర్యాదు పై స్పందించిన విద్యుత్ సబ్ ఇంజనీర్ హరిప్రవీణ్ శుక్రవారం ఆళ్లపాడులోని రైతు వ్యవసాయ భూమిలో సర్వే నిర్వహించారు. సర్వే నివేదిక ను ఉన్నతాధికారులకు న పంపిస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ కందుల పాపారావు ఆళ్లపాడు విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ పుట్ట కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగపరచుకోండి

### తాసిల్దార్ కూరపాటి అనంతరాజు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండలంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగపరచుకోవాలని మండల తాసిల్దార్ కూరపాటి అనంతరాజు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం తిమినేని పాలెం, నేరేడ గ్రామాల్లో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో మాట్లాడారు. రెవెన్యూ సదస్సులో సమస్యలను వీలైనంత త్వరలో పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైతే భూ సర్వే కూడా నిర్వహిస్తామని ఆయన వివరించారు .గతంలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలు భూభారతి చట్టం వలన త్వరగా పరిష్కారం అవుతాయని ఆయన వివరించారు. కార్యక్రమాలలో డిప్యూటీ తాసిల్దార్ ,గిరధావర్లు రఘు ,జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్‌నీ కలిసిన రహీమ్ షరీఫ్

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



వరంగల్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జాటోతు రామచంద్ర నాయక్ తెలంగాణ శాసన సభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన సందర్భంగా మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్ హైదారాబాద్ లోని వారి నివాసంలో రామచంద్ర నాయక్ నీ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎంఎల్ఏ గిరిజన బిడ్డ రామచంద్ర నాయక్ నీ డిప్యూటీ స్పీకర్ గా నియమించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## తుంగతుర్తి మండల సమైక్య అధ్యక్షురాలుగా గుండగాని జమున

### మహిళా సంఘాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల సమైక్య కార్యాలయంలో శుక్రవారం తుంగతుర్తి మండల సమైక్య కార్యవర్గ పదాధికారుల ఎన్నిక నిర్వహించారు. దీనికి 27 గ్రామ సంఘాల ఓబి వారు హాజరయ్యారు. అందులో మండల సమైక్య అధ్యక్షురాలుగా గుండగాని జమున ఎన్నికయ్యారు. తూర్పుగూడెం వివో కార్యదర్శిగా సిహెచ్ మమత,అన్నారం వివో టు కోశాధికారిగా ఎం.మల్లిక, సంగెం వివో టు స్వయంకృషి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలులు,ఏపిఎం,సీసీలు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
14-06-2025
5

# ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

**ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి**

**పిడిఎస్యు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి కంటేశ్వర్ బైపాస్ రోడ్ లో గల ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నర్సరీ నుంచి ఇంటర్ వరకు ప్రైవేట్ విద్యా సంస్థలు లక్షలాది రూపాయలు ఫీజులు పెట్టి విద్యార్థుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, బుక్స్ యూనిఫామ్, షూ, ల్యాబ్, ఈవెంట్స్, సైన్స్ ఫెయిర్ రకరకాల పేర్లతో ఫీజుల దోపిడీ చేస్తున్నారని,వీటిని నియంత్రించడానికి ఫీజుల నియంత్రణ చట్టం రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలని, వచ్చే అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అన్నారు.ఫీజుల నియంత్రణపై అధ్యయనం చేసిన తెలంగాణ విద్యా కమిషన్ తెలంగాణ ప్రైవేట్ అండ్ ఎయిడెడ్ స్కూలు రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు 2025 పేరిట జనవరి 24 రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు.అదేవిధంగా పేద విద్యార్థులు చదువుకునే ఇంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని కోరారు. మీరిచ్చిన జెన్యూన్ డిమాండ్స్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు మనోజ్, నగర నాయకులు సాయికిరణ్, రాజు, చరణ్ తేజ, రెడ్డి, వంశీ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోవాలి

**ఏఓ సిద్ధిరామేశ్వర్..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



వానాకాలం 2025 సీజన్‌కు సంబంధించి రైతు భరోసా పథకం కింద ఆర్థిక సాయం పొందాలనుకుంటున్న నూతనంగా పట్టాలు పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఎడపల్లి మండల వ్యవసాయాధికారి సిద్ధిరామేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతులు తమ దరఖాస్తులను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు ఈ నెల 20వ తేదీలోగా సమర్పించాలని సిద్ధిరామేశ్వర్ సూచించారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలు, పట్టాదారు పాస్‌బుక్, భూమి వివరాలను జతచేయాల్సి ఉంటుంది. గతంలో రైతు భరోసా పథకం పొందిన రైతులు ఎలాంటి పత్రాలు మళ్ళీ సమర్పించాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.పథకానికి సంబంధించి ఏమైనా సందేహాలుంటే స్థానిక వ్యవసాయ విస్తరణాధికారులను లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని సిద్ధిరామేశ్వర్ పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు జిల్లా బృందం

**విజేతలుగా తిరిగి రావాలని అభినందించిన జిల్లా సంఘం బాధ్యులు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లా బాలబాలికల బృందం ఖరార్ అయింది. ఇటీవల నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని మంచిప్పలో అండర్ - 15 జిల్లా స్థాయి బాలబాలికల రెజ్లింగ్ ఎంపిక పోటీలు నిర్వహించారు. వివిధ వ్యక్తిగత శరీర బరువు కేటగిరిలో నిర్వహించిన ఈ ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా బృందానికి ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా బృందం ఈనెల 14న హైదరాబాదులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా జిల్లా రెజిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత కలెక్టరేట్ గ్రౌండ్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు భక్తవత్సలం, ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్ సుబేదార్, నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగరావు తదితరులు జిల్లా బృందాన్ని అభినందిస్తూ విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించే జిల్లా బంధానికి కోచ్ కం మేనేజర్లుగా దేవేందర్, హిమబిందు వ్యవహరించనున్నారు.

## ఎడపల్లి బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

**సంస్థాగత బలోపేతంపై చర్చ...**




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

బీజేపీపార్టీ ఎడపల్లి మండల కార్యవర్గ సమావేశం శుక్రవారం ఠాణాకలాన్ గ్రామంలో జరిగింది.బీజేపీ మండల అధ్యక్షులు కోలా ఇంద్రకరణ్ అధ్యక్షతన, మండల ఇంచార్జి పిల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ మేరకు గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో మరణించిన వారికి నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం, పార్టీ సంస్థాగత బలోపేతంపై విస్తృతంగా చర్చ జరిగింది.ఈచర్చలో భాగంగా ఎడపల్లి మండలంలోని 11ఎంపీటీసీ స్థానాలకు గాను 11మంది శక్తి కేంద్ర ఇన్చార్జిలను నియమించారు.అలాగే ఎడపల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా ప్రేమ్ కుమార్‌ను నియమిస్తూ కార్యవర్గం నిర్ణయం తీసుకుంది.సమావేశంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడానికి, రాబోయే ఎన్నికలకు పార్టీని సిద్ధం చేయడానికి చేపట్టాల్సిన కసరత్తుపై కీలక చర్చలు జరిపారు.ఈ సమావేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపిందని,రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలు మరింత ఉధృతం అవుతాయని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోధన్ అసెంబ్లీ కన్వీనర్ కూరెళ్ళ శ్రీధర్, మండల కార్యవర్గ సభ్యులు, వివిధ మోర్చాల అధ్యక్షులు,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్ వాడి పిల్లలకు ఎగ్ బిర్యానీ..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



అంగన్ వాడి కేంద్రాలలో చిన్నారులకు ఎగ్ బిర్యానీ అందజేస్తున్నట్లు ఐసి డిఎస్ సూపర్ వైజర్ ఆసియా అన్నారు.శుక్రవారం బోధన్ పట్టణంలోని తట్టికోట కాలనీలో గల అంగన్ వాడి కేంద్రంలో నిర్వహించిన అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో పిల్లలకు భోజనంతో పాటు దుస్తులు కుడా ఇస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడీ పథకాలు, పోషకాహార కార్యక్రమాలు, మహిళా శిశు సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యల గురించి పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. చిన్నారుల ఆరోగ్యం, విద్య, మానసిక అభివృద్ధి కోసం ప్రతి తల్లి తండ్రి అంగన్వాడీ కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని ఆమె సూచిం చారు.ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లోకేశ్వరి,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన బోధన్ సబ్ కలెక్టర్.

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన వినయ్ కృష్ణ రెడ్డిని బోధన్ సబ్ కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిశారు.శుక్రవారం నూతన కలెక్టర్ ను కలిసి బోధన్ పరిస్థితులు పై చర్చించారు.

## పాఠ్యపుస్తకాలు ఎకరూపు దుస్తులు పంపిణీ చేసిన ఎంపిడిఒ..



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో, అలాగే మాదాపూర్ ప్రాథమిక పాఠశాలలో, ఎంపీడీఓ లక్ష్మారెడ్డి విద్యార్థినలకు, తెలంగాణా రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న ఉచితపాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, ఏకరూపాదుస్తులు శుక్రవారం పంపిణి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు పాఠశాలలు ప్రారంభించి రెండు మూడు నెలలవరకు పాఠ్యపుస్తకాలు, ఏకరుపాదుస్తులు పంపిణి చేసేదని, ఈ ప్రభుత్వం విద్యార్థుల పట్ల శ్రద్ధవహించి, పాఠశాలలు పునఃప్రారంభమైన మొదటి రోజే అందించడం గొప్పవిషయమన్నారు. దీనివలన విద్యార్థులు గురువులు చెప్పిన పాఠాలు విని,పుస్తకాల ద్వారా నివృతి చేసుకోవచ్చన్నారు. విద్యార్థులంత గురువులు చెప్పిన పాఠాలు శ్రద్ధగావిని , ఉన్నతస్థాయిలో ఉండి తలితండ్రులకు ,విద్యబుద్ధులు నేర్పిన గురువులకు మంచిపేరుతేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటి, డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, ఎంపీఓ శ్రీనివాస్,మండల విద్యాదికారి సత్యనారాయణ, ఎపిఎం అనిల్ కుమార్, ఉపాధ్యాయినులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విమాన ప్రమాదం బాధాకరం

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




అహ్మదాబాద్ విమానం ప్రమాదానికి గురికావడం చాలా బాధాకరమని, విమాన ప్రమాదం తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. విమాన ప్రమాదంలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అహ్మదాబాద్ లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనకు విచారం వ్యక్తం చేస్తూ, ప్రమాదంలో మరణించిన మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ప్రమాదంలో 169 మంది భారతీయులు, 53 మంది ఇంగ్లాండ్ పౌరులు, ఒక్క కెనడియన్, చాలా మంది విమాన సిబ్బంది, అదేవిధంగా విమానం కుప్పకూలిన ప్రాంతంలో 20 మంది మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జరిగిన ఘటనపై కేంద్రం తక్షణమే చర్యలు తీసుకొని, బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖాలు చేసిన ధన్పాల్ శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రెండేళ్లకు ఒకసారి జరిగే ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్ష పదవికి ధన్పాల్ శ్రీనివాస్ గుప్తా ప్యానెల్ ఈ రోజు ఆరు అనుబంధ సంఘాలతో కిసాన్ గంజ్ లోని ఆర్యవైశ్య పట్టణ సంఘంలో నామిషన్ దాఖాలు చేశారు. ఈ సందర్భంగా ధన్పాల్ శ్రీనివాస్ మాట్లాడుతు ఆర్యవైశ్య పట్టణ సంఘం ఓటరు మహాశాయులు అందరు ఎన్నికల్లో స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సంఘ అభివృద్ధికి, నిస్వార్థంగా సేవలాంధించే నాయకులను ఎన్నుకోవాలని సంఘ ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. ఎన్నికల్లో తమ ప్యానెల్ ను భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని వేడుకున్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేవిదంగా చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారి విజయ్ కుమార్ ను కోరారు. నగరంలో దాదాపు పదివేల సభ్యత్వం కలిగిన అతి పెద్ద ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షా ఎన్నిక నామినేషన్ దాఖాలు చేయడానికి తనకు మద్దతుగా వచ్చిన సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోపాల్ద లక్ష్మి కాంతం, కంకణాల లక్ష్మణ్, లాభిషెట్టి శ్రీనివాస్, మారా లింగేష్, ఇల్లేందుల ప్రభాకర్, వీరమల్లి రమేష్, కందకుర్తి రామకృష్ణ, అన్ని గల్లీ సంఘాల ఆర్య వైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ విత్తనాలను అరికట్టడంలో రైతుల పాత్ర కీలకం

**జిల్లా వ్యవసాయ అధికారి కల్పన**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో నకిలీ, నిషేధిత విత్తనాలను అరికట్టడంలో రైతుల పాత్ర కీలకమైదని, రైతులు పత్తి విత్తనాల నాణ్యత నిర్ధారించేందుకు లైసెన్స్ కలిగిన డీలర్ల నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన శుక్రవారం ప్రకటనలో తెలిపారు. విత్తన కొనుగోలు సమయంలో డీలర్ల ప్రమాణాలు నిర్ధారించుకోవడంతో పాటు కొనుగోలు చేసిన విత్తనాల సంబంధిత రశీదులను భద్రపరుచుకోవాలని, మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. నకిలీ, నిషేధిత విత్తనాల అరికట్టడంతో పంట సామర్థ్యాన్ని పెంచుకోవచ్చునని, సాగు సమయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైనా, పంట దిగుబడి సరిగా రాకపోయినా ఎవరైతే లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద కొనుగోలు చేశారో వారికి మాత్రమే నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు పత్తి, వరి ఇతర విత్తనాలను లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, లైసెన్స్ లేని డీలర్ల వద్ద కొనుగోలు చేసినట్లయితే వారికి ఎలాంటి నష్టపరిహారం పొందే అవకాశం ఉండదని సూచించారు.

## కొత్త కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఆల్ పెన్షనర్స్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వినయ్ కుమార్ రెడ్డిని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవిల్ నారాయణ, నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు సిర్ప హనుమాన్లు, జిల్లా కార్యదర్శి మదన్మోహన్, జిల్లా నాయకులు హామీదుద్దీన్, నరేందర్, పురుషోత్తం, సాంబశివ రావు, సిర్ప లింగయ్య, రాధా కిషన్, లావు వీరయ్య తదితరులు ఉన్నారు.



# సిర్పూర్ జెడ్పిహెచ్ఎస్‌లో ఏక దుస్తుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మోపాల్ మండలం సిర్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థులకు ఏక దుస్తుల పంపిణీ, కొత్తగా పాఠశాల చేరిన విద్యార్థులకు పుస్తకాలు, నోటుపుస్తకాలు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ తెలిపారు. శనివారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏక దుస్తుల పంపిణీ మరియు నోటు పుస్తకాల పంపిణీ సభా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గేమ్సింగ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ సిరిపూర్ ఉన్నత పాఠశాల వేసవి సెలవుల్లోనూ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులని పాఠశాల వైపు మళ్లించడంలో కృతకృత్యులైనారని, గత సంవత్సరంలో అనేక విజయాలు సాధించినట్లుగానే ఈ సంవత్సరం కూడా పాఠశాల విద్యార్థులు అనేక రంగాలలో రాణించి మంచి మార్కులతో ముందుకెళ్లాలని, మరల 100% పదవ తరగతి ఫలితాలను సాధించాలని, వారు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముత్యం, మధు, రజనీకాంత్, గంగాధర్, రాజేశ్వర్, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
14-06-2025


# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు గుణాత్మక విద్య

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం ఇందారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, టేకుమట్ల, కిష్టాపూర్ లలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, టేకుమట్లలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, హాజరు పట్టికలు, రిజిస్టర్లు, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, మూత్రశాలలు, వంటశాల, భోజనశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు తమకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకొని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని, అంగన్వాడీ కేంద్రంలో నూతనంగా చేరిన విద్యార్థులకు అందజేశారు. సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో భాగంగా పిల్లలతో అక్షరాలు దిద్దించారు. అంగన్వాడీ కేంద్రాల నుండి పాఠశాలలకు వచ్చే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలను అమలు చేస్తూ, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎత్తు, బరువు, కొలతలు ఎప్పటికప్పుడు పరిశీలించి వారి శారీరక, మానసిక ఎదుగుదలను పర్యవేక్షిస్తూ, లోపం గల పిల్లలను గుర్తించి, వారు సాధారణ స్థితికి చేరుకునే వరకు పోషకహారం, అవసరమైన మందులను అందించాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థులు ఇంగ్లీష్ లో వ్రాయడం, చదవడం, మాట్లాడటం నేర్పించాలని తెలిపారు. బడి వయస్సు గల ప్రతి ఒక్కరు పాఠశాలలో ఉండాలని, బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి విద్య ఆవశ్యకతపై వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలు పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలలో అందిస్తున్న ఆహారం, సౌకర్యాలపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకొని బడికి రాని తమ స్నేహితులను పాఠశాలకు తీసుకురావాలని సూచించారు. చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలలో నిలువాలని ఆకాంక్షించారు. టేకుమట్ల, కిష్టాపూర్ గ్రామాలలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులను మండల తహశీల్దార్ వనజారెడ్డితో కలిసి సందర్శించి, దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీధర్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లాలో పిల్లల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో యుఐడి అసిస్టెంట్ మేనేజర్ మహ్మద్ శౌభన్, ప్రత్యేక ఉప పాలనాధికారి డి చంద్రకళ, మంచిర్యాల ఏసిపి ప్రకాష్ లతో కలిసి జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు కలిగి ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, వసతి గృహాలలో పిల్లలను చేర్పించే సమయంలో ఆధార్ కార్డు తీసుకోవాలని, 0-8 సంవత్సరాల వయస్సు గల వారికి ఆధార్ నమోదు కొరకు జనన ధృవీకరణ పత్రం తీసుకోవాలని, ఆధార్ కార్డులో మార్పుల కొరకు నివాస ధృవీకరణ పత్రంను ప్రామాణికంగా తీసుకోవాలని, ఇతర ఏదైనా ఆధారం కలిగి ఉంటే సరి చేయాలని తెలిపారు. తహశీల్దార్ల పరిధిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో 7 మంది అనాథలకు ఆధార్ కార్డులు జారీ చేయడం జరిగిందని, ఆధార్ కార్డు నమోదు కొరకు జిల్లాలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి, విస్తృత ప్రచారం నిర్వహించాలని, ఇంటింటికి ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆధార్ కార్డు లేనట్లయితే అర్హత ఉన్నా ప్రభుత్వం నుండి లభించే సదుపాయాలు కోల్పోతారని వివరించాలని తెలిపారు. ఆధార్ కార్డు కలిగిన వారు పుట్టిన తేదీ ఒకసారి, పేరు 2 సార్లు మాత్రమే మార్చుకోవచ్చునని సూచించారు. ఆధార్ కార్డు ఇంటికి రాకపోతే తపాలా కార్యాలయంలో పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జూపిటర్స్ కోచింగ్ సెంటర్ ను సీజ్ చేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని కాలేజీ రోడ్ లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, కనీస సౌకర్యాలు, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న జూపిటర్స్ నవోదయ, సైనిక్ కోచింగ్ సెంటర్ పై చట్టపరంగా చర్యలు తీసుకొని, కోచింగ్ సెంటర్ ను సీజ్ చేయాలని తెలంగాణ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ శుక్రవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. కోచింగ్ సెంటర్ ను విద్యాశాఖ, మున్సిపల్, అగ్నిమాపక శాఖ, వివిధ ఏ ఇతర శాఖల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా, నిర్మాణం సైతం పూర్తికాని మూడంతస్తుల ఇంటి భవనంలో, కింద కుటుంబాల నివసిస్తుండగా, పై అంతస్తులో కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారన్నారు. 08 నుండి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలను అడ్మిషన్లు తీసుకుంటూ, ఒక్క అడ్మిషన్ విలువ కోచింగ్, హాస్టల్ కు లక్షలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ, విద్యను వ్యాపారం చేస్తూ, వివిధ స్టేషనరీ సామాన్లు అమ్ముతున్నారని ఆరోపించారు. ఆ భవనంలో ప్రమాదాలు పొంచి ఉన్నాయని, తెలిసి తెలియని చిన్న పిల్లలను అడ్మిషన్ తీసుకొని ఉంచడం వలన ఏదైనా ప్రమాదాలు జరగరానిది జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. పిల్లల బంగారు భవిష్యత్తును సంబంధిత అధికారులు దృష్టిలో పెట్టుకొని, విచారణ జరిపించి, అధిక ఫీజులను అరికట్టి, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి నిర్వహిస్తున్న ఆ కోచింగ్ సెంటర్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

ప్రపంచ రక్త దాతలు దినోత్సవం జూన్ 14న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేయాలని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి ప్రకటనలో కోరారు. ప్రస్తుతం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో రక్త నిల్వలు పూర్తిగా అట్టడుగు స్థాయికి చేరుకున్నాయని, రక్త నిల్వలు అందక తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు, ప్రభుత్వ ఆసుపత్రి గర్భిణీ స్త్రీలు, డయాలసిస్ పేషెంట్లు, ప్రాణాపాయ స్థితిలో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జూన్ 14న ప్రపంచ రక్త దాతలు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రక్తదాన శిబిరంలో రక్త దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని కోరారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షునిగా మరో మారు అవకాశం కల్పించండి

**సంఘం అభివృద్ధికి కృషి అధ్యక్ష అభ్యర్థి బత్తుల శ్రీనివాస్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడిగా మరో మారు తనకు అవకాశం కల్పించాల్సిందిగా పద్మశాలి సంఘం అధ్యక్ష అభ్యర్థి బత్తుల శ్రీనివాస్ కోరారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూన్ 15న జరగనున్న పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుని ఎన్నికల్లో కుల బాంధవులందరూ తమ అమూల్యమైన ఓటును రాట్నం గుర్తు (క్రమసంఖ్య 3) పై వేసి, తనను గెలిపించి, మరో మారు అవకాశం కల్పించాల్సిందిగా కోరారు. గతంలో 2015లో సంఘం అధ్యక్షునిగా సంఘానికి సేవలు చేశానని గుర్తు చేశారు. ఆ సమయంలో అందరి సహకారంతో సంఘం అభివృద్ధిలో ముందుండి కుల బాంధవుల సమస్యలను పరిష్కారానికి సహాయ సహకారాలు అందించానని, అందరి సహకారంతో సంఘ భవనాన్ని నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా కులదైవమైన మార్కండేయ స్వామి గుడి నిర్మాణ సైతం కృషి చేశానని గుర్తు చేశారు. ఆనాటి కృషి ఫలితంగా పట్టణంలోని ఇండియన్ గ్యాస్ గోదాం సమీపంలో ఆలయ నిర్మాణానికి 10 గుంటల స్థలం మంజూరు చేయడం జరిగిందని, ఆ స్థలంలోనే 2023లో గుడి నిర్మాణానికి ఆనాటి ఎమ్మెల్యే బాల్క సుమన్ చేతుల మీదుగా భూమి పూజ సైతం నిర్వహించుకున్నామని తెలిపారు. అదేవిధంగా పద్మశాలి భవన్లో సదుపాయాల కల్పనకు కృషి చేయడం తో పాటు కుల బాంధవులకు అండగా ఉంటూ, ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. అధ్యక్షునిగా మరో మారు తనకు అవకాశం కల్పిస్తే, అందరి సహాయ సహకారాలతో మార్కండేయ స్వామి గుడి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అధ్యక్షునిగా తనను గెలిపిస్తే కుల బాంధవులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాల్పంచుకుంటానన్నారు. అదేవిధంగా పద్మశాలి భవన లో మెరుగైన సదుపాయాలకు కల్పిస్తానని, ప్రభుత్వ పథకాలు కుల బాంధవులకు అందేలా కృషి చేస్తానని, మహిళ కొరకు గతంలో నిర్వహించిన విధంగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సైతం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కుల సంఘం సభ్యులు ఒడ్నాల శంకర్, ఒడ్నాల ప్రభాకర్, కొండి కనకయ్య, ఆడెపు వేణు, నాగభూషణం, గుడిపల్లి సంతోష్, అడిగొప్పుల మురళి, వలుస సదానందం, కుడికాల రాజు, మేకల వెంకటేశ్వర్లు, బండారి సదానందం, బండారి సత్యనారాయణ, నల్ల అశోక్, కొండి నర్సయ్య లు పాల్గొన్నారు.

## విమాన ప్రమాద బాధితులకు ఉపాధ్యాయుల నివాళులు..



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో జరిగిన విమాన దుర్ఘటనకు సంతాపం తెలియజేస్తూ బోధన్ లో వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. వృద్ధులకు సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. విమాన దుర్ఘటన అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో బోధన్ మండల విద్యాశాఖ అధికారి నాగయ్య ,మండల విద్యాశాఖ అధికారి శంకర్ ,మొస్రా మండల విద్యాశాఖ అధికారి నాగనాథ్ ,పి ఆర్ టి యు శంకర్ ,బోధన్ తపాస్ రాష్ట్ర నాయకులు కర్నె శంకర్, వివిధ మండలాల సంఘాల బాధ్యులు, ప్రాథమిక సభ్యులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల పై అవగాహన ర్యాలీ...



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని పట్టణ సిఐ వెంకటనారాయణ అన్నారు. బోధన్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా నుండి కొత్త బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ వెంకట నారాయణ మాట్లాడుతూ..గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతు న్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో విద్యా వికాస్ కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్,డ్రైవర్లు, పట్టణ ప్రజలు,యువత పాల్గొన్నారు.

## మత్తుపదార్థాల వినియోగంపై అవగాహన



**టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్**

.మత్తుపదార్థల వినియోగంపై అలాగే మహిళలపట్ల జరుగుచున్న నేరాలపై ర్యాలీ నిర్వహించి ,వాటివల్ల ప్రజలకు కలిగే అనర్థాలపై, మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ అవగాహన కల్పించారు. మాక్లూర్ మండలం దాస్ నగర్, దక్పారం గ్రామాల వద్ద తన సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ, ప్రజలు మత్తుపదార్థలు, గంజాయి గుట్కాలాంటి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా యువత మత్తుపదార్తలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. విద్యార్థులు మత్తుపదార్థలకు అలవాటుపడి, చదువులో ఏకాగ్రత్తలోపించి అనుకున్నదానిని సాధించలేక జీవితాన్ని నాసినం చేసుకున్నావా రౌతున్నారని తెలియపరిచారు. మత్తు పదర్తాలు తాగడం వలన మహిళలపట్ల అనుచితంగా ప్రవర్థిస్తున్నారని, మత్తుపదార్థల వలనే మహిళలపై దాడులు ఎక్కువ జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎస్. ఐ.రాజశేజర్ తోపాటు హెడ్ కానిస్టేబుల్ అజ్మత్,కానిస్టేబుల్ విజయ్ బాబు, కే.రంజిత్ పి.రంజిత్ పాల్గొన్నారు

## జాతీయ స్థాయి పోటీలలో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

గోవా లో జూన్ 4 నుండి జూన్ 7 వరకు జరిగిన జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలలో జిల్లా ఖేలో ఇండియా బాక్సింగ్ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్ లో జిల్లా యువజన క్రీడా సేవాల శాఖ అధికారి జి హనుమంత్ రెడ్డి, బాక్సింగ్ శిక్షకులు సిహెచ్ రాజేష్ లతో కలిసి, క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, గోవాలో జరిగిన జాతీయ స్థాయి బాక్సింగ్ జూనియర్ విభాగం పోటీలలో 48 నుండి 50 కిలోల విభాగంలో ఎండి ఉబైద్ఖాన్, 50 నుండి 52 కిలోల విభాగంలో క్రితి అగర్వాల్ లు వెండి పతకాలు సాధించారని తెలిపారు. మున్ముందు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పతకాల సాధనలో విశేష కృషి బాక్సింగ్ శిక్షకుడు సిహెచ్ రాజేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (14-06-2025)MADKAK_nelgiri main pages (13-02).qxd 6/14/2025 5:27 AM Page 7



# ప్రభుత్వ పాఠశాల సామూహిక అక్షరాభ్యాసం





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి/ మందమర్రి:-

జిల్లాలోని నెన్నెల మండలం గంగారం ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో నమోదైన ఒకటవ తరగతి విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఆవడం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పి రాజ్యలక్ష్మి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, గంగారం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇటీవలే 23 లక్షల 20 వేల రూపాయలతో పాఠశాలకు కాంపౌండ్ వాల్ మంజూరు చేయడం జరిగిందని, అతి త్వరలోనే సివిల్ వర్క్ పూర్తిచేసి, పాఠశాలకు రంగులు వేయడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల మండలంలోనే ఉత్తమ పనితీరు కనబరుస్తూ, ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంటూ ఉందన్నారు . పెద్ద ఎత్తున పాఠశాలలో విద్యార్థులు నమోదు చేయుటకు సహకరించాలని కోరారు. ఆవడం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, గంగారం పాఠశాల ఉపాధ్యాయులు అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు అని, ఇక్కడ చదువుకున్న విద్యార్థులు సైతం అత్యంత క్రమశిక్షణ కల విద్యార్థులు అని తెలిపారు. అనంతరం విద్యార్థులందరికీ నోట్ పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిబాబు, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.మందమర్రి పట్టణంలో..పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపిపిఎస్) లో శుక్రవారం పాఠశాల ఒకటవ తరగతి విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వైద్య శ్రీనివాసచారి మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో అడ్మిషన్లు పొందిన ఒకటవ తరగతి విద్యార్థులచే అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ, వారికి నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్, అందజేయడం తోపాటు ఉచితంగా మధ్యాహ్న భోజనాన్ని సైతం అందిస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భీమ్ పుత్ర శ్రీనివాస్ జలంపెల్లి, జనగామ ఉమాదేవి, చింతకింది లలిత, గుడివెనక రవి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వయోజన విద్యాధికారి ఏ పురుషోత్తం నాయక్, జిల్లా షెడ్యూల్డ్ కులముల సహకార సంస్థ ఈడి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్ లతో కలిసి సిసి లు, ఏపిఎం లు, ఆపరేటర్లతో న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమంతో జిల్లాలో నిరక్షరాస్యులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లాలో 15 సంవత్సరాలపై బడిన 1 లక్షా 20 వేల మంది నిరక్షరాస్యులను గుర్తించడం జరిగిందని, కార్యక్రమం మొదటి విడతలో భాగంగా 30 వేల 600 మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని కాసీపేట మండలాన్ని ఎంపిక చేసి, 100 శాతం అక్షరాస్యత మండలంగా మార్చడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఉల్లాస్ యాప్ తో జూన్ 20 లోగా నిరక్షరాస్యుల వివరాలను నమోదు చేయాలని సూచించారు.అక్షరాస్యులుగా మారిన వారికి ధృవీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. వయోజనులు చదువుకున్నట్లయితే పిల్లలకు విద్య అభ్యసించేందుకు ఆసక్తి పెరుగుతుందని, రైసింగ్ తెలంగాణ 2047లో భాగంగా న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, లక్ష్యాలను 100 శాతం సాధించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్య బోధనలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వాలంటీర్లు ఉల్లాస్ యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని, ఆ దిశగా సెర్ప్, స్వయం సంఘాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేసి, అక్షరాస్యుల సంఖ్యను పెంపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

వివిధ రకాల సమస్యల పరిష్కారం, ధృవపత్రాల జారీ కొరకు వచ్చే అర్జీదారుల సమస్యలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని తహశీల్దార్ సదానందంతో కలిసి సందర్శించి, రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులకు సంబంధించి రికార్డులను సరి చూసి, క్షేత్రస్థాయిలో విచారించి, సమస్యను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ రకాల సమస్యల పరిష్కారం, ధృవపత్రాల జారీ కొరకు వచ్చే దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయాలని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేసి, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మితమవుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి, త్వరగా నిర్మాణం పూర్తయ్యే విధంగా అధికారులు, గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద భాధితులకు నివాళులు : జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం తీవ్ర విషాదకరం. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారిని గుర్తుచేస్కుంటూ మౌనం పాటించి నివాళులు అర్పించారు. టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి స్టాండింగ్ కమిటీ మెంబెర్ వి. జగదీశ్వర్ గౌడ్ గాయపడినవారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ.బాధిత కుటుంబాలకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు.



# జులై 9న గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడం కోసం జూలై 9న నిర్వహించు గ్రామీణ బంద్ లో రైతులు, రైతు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేసి, ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) జిల్లా అధ్యక్షుడు సంకె రవి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లాలోని భీమిని మండలం కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సంకె రవి మాట్లాడుతూ, కేంద్రాల్లోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులకు వ్యవసాయాన్ని భారంగా మార్చే విధానాలు అమలు చేస్తుందని ఆరోపించారు. రైతులు ఎంతో కష్టపడి పంటలు పండించి, దేశానికి తిండి పెడుతుంటే, బీజేపీ ప్రభుత్వం మాత్రం పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ చట్టం చేయడం లేదని విమ ర్శించారు. కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు రద్దుచేసి, ఎరువులకు ఇస్తున్న సబ్సిడీలు తగ్గిస్తూ, రైతులపై భారం మోపడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు, రుణమాఫీ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. భూభారతిలో అనేక లోపాలున్న వాటిని సరిదిద్దే చర్యలు తీసుకోవడం లేదని, దీంతో రైతులకు మేలు జరిగే పరిస్థితులు లేకుండా పోతున్నాయన్నారు. అనంతరం సంఘం భీమిని మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. తెలంగాణ రైతు సంఘం భీమిని మండల కన్వీనర్ గా చెలిమెల తిరుపతి , సభ్యులుగా కామెర మల్లేష్ లను నియమించారు. ఈ కెవిపిఎస్ జిల్లా నాయకుడు గుమసా అశోక్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయు) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఐబి చౌరస్తా, వెంకటేశ్వర టాకీస్ చౌరస్తా, లక్ష్మిటాకీస్ చౌరస్తాలను మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శివాజీ తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి, సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులు 3 నెలల రేషన్ సన్న బియ్యం పొందాలి

**జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, కార్డుదారులు రేషన్ బియ్యంను పొందాలని జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. రేషన్ కార్డుదారులు జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ సన్న బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల నుండి జూన్ 30 వరకు పొందవచ్చునని తెలిపారు. తహశీల్దార్లు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తమ పరిధిలో రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను పర్యవేక్షిస్తారని, జిల్లాలో ఇప్పటివరకు 2,23,844 మంది రేషన్ కార్డుదారులకు గాను 64.82 శాతంతో 1,30,493 కార్డుదారులకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలో సరిపడా బియ్యం నిల్వలు ఉన్నాయని,జూన్ 30 వరకు పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని, కార్డుదారులు తొందర పడకుండా తమకు కేటాయించిన రేషన్ సన్నబియ్యం తీసుకోవచ్చునని తెలిపారు. రేషన్ డీలర్ కానీ,కార్డుదారులు కానీ రేషన్ సన్న బియ్యం పక్కదారి మళ్లించి, విక్రయించినట్లయితే తెలంగాణ ప్రజా పంపిణీ వ్యవస్థ చట్టం ప్రకారం సదరు రేషన్ డీలర్ లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుదారుడు సదరు కార్డును రద్దు పరచి,క్రిమినల్ కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి..

**విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణి..**

**కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి..**



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

బాలానగర్ డివిజన్ చెరబండ రాజు నగర్ లో నూతనంగా అభివృద్ధి చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణి చేసిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణ్ జ్యోతి , ఏంఈఓ హరీష్ చంద్ర తో పాటు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా,చెరబండ రాజు నగర్ అధ్యక్షులు సంద్ర సునీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ .సాగర్ నాయకులు దేవులపల్లి కృష్ణమూర్తి,రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్ , ఓదయ్య , జక్కా శ్రీనివాస్ రావు , ముత్యాల మురళీధర్ ముదిరాజ్ , మధులత , రిషియాదవ్, సందీప్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

## యూజీడీ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ పరిధిలోని నాగమ్మ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురా వాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, కాసాని శంకర్, దాతి రమేష్, వెంకట్రావు, కటికరవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# హోరా హోరీగా పద్మశాలి సంఘం ఎన్నికలు

### సార్వత్రిక ఎన్నికలను తలపిస్తున్న ఎన్నికలు
### నేటితో ముగిసిన ప్రచార పర్వం
### జూన్ 15న ఎన్నికలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**
పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలు సార్వత్రిక ఎన్నికలను తలపిస్తున్నాయి. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికి ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉండగా, అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారాన్ని నిర్వహించారు. నేటితో ప్రచార పర్వం ముగియగా, జూన్ 15న పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల్లో విజయం పై అభ్యర్థులు ఎవరికి వారే భీమా వ్యక్తం చేస్తున్నారు.

### హోరాహోరీ పోటీలో గెలుపు ఎవరిది

పద్మశాలి సంఘం ఎన్నికలు జూన్ 15న నిర్వహిస్తుండగా అధ్యక్ష పరిధిలో అడిచర్ల నాగేందర్, బత్తుల సతీష్, బత్తుల శ్రీనివాస్ లు బరిలో ఉన్నారు. బత్తుల శ్రీనివాస్ గతంలో అధ్యక్షునిగా కొనసాగగా, ఆ అనుభవంతో కుల బాంధవులను ప్రసన్నం చేసుకోవడానికి విస్తృత ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా భక్తుల సతీష్ సైతం యువకుడిగా వ్యాపార వేత్తగా పాత్రికేయునిగా సమాజంలో తనకున్న పరిచయాలు వినియోగించుకుంటూ కుల బాంధవులను ప్రసన్నం చేసుకోవడానికి కృషి చేస్తున్నారు. అదే విధంగా మరో అభ్యర్థి ఆడిచర్ల నాగేందర్ సైతం పాత్రికేయునిగా, న్యాయవాదిగా సమాజంలో, కుల సంఘంలో తన కున్న పరిచయాలను వినియోగించుకుంటూ, ఎలాంటి హంగు ఆర్భాట లేకుండా, సాదాసీదాగా శివలింగం(క్రమసంఖ్య 1) గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని తనదైన శైలిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కుల బాంధవులను స్వయంగా కలుస్తూ, సోషల్ మీడియా, వాట్సప్ వేదికగా తమకే ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించారు. నేటితో ప్రచార పర్వం ముగియగా, గెలుపే లక్ష్యంగా ఎవరి



వంచనాలు వారు వేసుకుంటున్నారు.

### ప్రచారంలో దూసుకుపోతున్న బత్తుల సతీష్

ముఖ్యంగా బత్తుల శ్రీనివాస్, బత్తుల సతీష్ ఇరువురి మధ్య లోనే పోటీ నెలకొనే అవకాశం ఉందని కుల బాంధవులు చర్చించుకుంటున్నారు. కాగా బత్తుల సతీష్ మొదటిసారి అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న తనదైన శైలిలో ప్రచారం నిర్వహించారు. యువకుడిగా, వ్యాపారవేత్తగా, పాత్రికేయుడుగా సమాజంలో మంచి సంబంధాలు కల సతీష్ కు మద్దతుకు చాలామంది పెద్దలతో పాటు పట్టణ ప్రముఖులు కలరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా తాను గెలుపొందితే పద్మశాలి భవనం అధికరణతో పాటు కులదైవమైన మార్కండేయ మహర్షి గుడి నిర్మాణ కృషి చేయడం చేస్తూ నిధులు సమీకరిస్తానని, అదేవిధంగా పద్మశాలి యువతీ యువకుల వివాహాల కోసం వివాహ పరిచయవేదిక ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘానికి ప్రభుత్వం నుండి నిధులు తీసుకురావడంతో పాటు సభ్యులందరికి కుల గుర్తింపు కార్డు మంజూరు చేసి, ప్రమాదంలో గాయపడ్డ వారికి మరణించిన వారికి ఆర్థిక సాయం అందించేలా కృషి చేస్తానని తెలిపారు. కుల బాంధవులందరూ తనను పెద్ద మనస్సుతో ఆశీర్వదించి, జూన్ 15న నిర్వహిస్తున్న ఎన్నికల్లో మార్కండేయ స్వామి (క్రమసంఖ్య 2) గుర్తు పై ఓటు వేసి, అధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. అదేవిధంగా బత్తుల శ్రీనివాస్ సైతం గతంలో అధ్యక్షునిగా సంఘానికి తాను చేసిన సేవలను వివరిస్తూ, ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. గతంలో అధ్యక్షునిగా చేసిన అనుభవంతో పాటు రాజకీయ నాయకునిగా సమాజంలో తనకున్న పరిచయాలను వినియోగించుకుంటూ, ఎన్నికల్లో విజయానికి శక్తివంచన లేకుండానే కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో అందరి సహకారంతో పద్మశాలి భవనం నిర్మించుకోవడం జరిగిందని, అదేవిధంగా మార్కండేయ మహర్షి గుడి నిర్మాణానికి స్థలం కేటాయింపు, భూమి పూజ సైతం నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. అధ్యక్షునిగా తనకు మరో మారు అవకాశం కల్పిస్తే, గుడి నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు సంఘ అభివృద్ధికి పద్మశాలి భవన్ లో మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కులబాంధవులు ఎన్నికల్లో రాట్నం(క్రమసంఖ్య 3) గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సార్వత్రిక ఎన్నికలు తలపించేలా జరుగుతున్న పద్మశాలి సంఘం ఎన్నికల్లో ఎవరు అధ్యక్షుడిగా విజయం సాధిస్తారో జూన్ 15 వరకు వేచి చూడాలి..



# రక్త దానం పోస్టర్‌ను ఆవిష్కరించిన టిపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**
మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన పోస్టర్ ను టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆవిష్కరించారు.. రక్త కొరత తో అనేక మంది తలసేమియా చిన్నారులు. రోగులు గర్భిణీ స్త్రీలు ఇబ్బంది పడుతున్నారు అని వారి కోసం ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యం లో అనేక రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు . మల్లు భట్టి విక్రమార్క జన్మదిన సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ యువజన కాంగ్రెస్, మండల కాంగ్రెస్ సహకారం తో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, భట్టి విక్రమార్క అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భద్రు నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జనప్రియ కుమార్, మరీదు శ్రీను నంబూరి నరసింహారావు. జెట్టం పుల్లయ్య, ఇరుగు నవీన్, తగరం రమేష్, తమ్మారపు మదన్ సాయి తదితరులు పాల్గొన్నారు

# ఖర్చుకు వెనకాడొద్దు



మొదటి పేజీ తరువాయి

బాధ్యతాయుతమైన పౌరులు గా రాణిస్తారని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, కళాశాల, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య, పాఠశాల విద్యా శాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు

నైరుతి రుతుపవనాలు చరుగ్గా కదులుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్ర వెల్లడించింది. శనివారం రాష్ట్రంలోని నిర్మల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ పేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్క కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు మరో నాలుగు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఉరుములు, పిడుగులు, గంటకు 40 నుంచి 50



కిలోమీటర్ల మేరకు ఈదురు గాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈమేరకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# కేటీఆర్‌కు మళ్లీ నోటీసులు

మొదటి పేజీ తరువాయి

బదలాయింపు జరిగినట్లు తేల్చారు. తాజాగా కేటీఆర్ విచారణ తర్వాత ఈ కేసుకు సంబంధించిన చార్జిషీటును దాఖలు చేసేందుకు ఏసీబీ అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

# బీసీ కమిషనర్ చైర్మన్ జి నిరంజన్‌కి వినతి..

### జనసేన నాయకులు ప్రేమ్ కుమార్



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**
ఖైరతాబాద్ లొ గల బిసి కమిషనర్ ఆఫీస్ లో కమిషనర్ గారిని కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ జాబితా నుండి తొలగించిన 26 కులాల వారిని తిరిగి బీసీ జాబితాలో చేర్చవలసిందిగా బీసీ కమిషనర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయవలసిందిగా కోరుకుంటూ కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ 14.08.2014 జి ఓ ఏం ఎస్ నెంబర్ : 3 ద్వారా గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 26 కులాలను బీసీ జాబితాలో నుండి తొలగించడం జరిగినది. ఈ 26 కులాల వారు ఆర్థికంగా వెనుకబడినవారు , విరిలో ఆటో రిక్షాకార్మికులు , హమాలిలు, నిర్మాణ రంగ కార్మికులు, వీధి వ్యాపారులు, వివిధ వృత్తులతో జీవనం సాగిస్తున్నారని , బీసీ జాబితా నుండి తొలగించడం వల్ల వీరికి ఆర్థిక ఉపాధి, ఉద్యోగాలు ,పిల్లలకు విద్యా అవకాశాలు కోల్పోయి గత 11వ సంవత్సరాలుగా వీరికి అన్యాయం జరిగిందని , ప్రస్తుతం 26 కులాలు వారు నిస్సహాయులై దయనీయ స్థితిలో ఉన్నారని , కావున వీరిని తిరిగి బిసి కులాల జాబితాలో చేర్చవలసిందిగా , బీసీ కమిషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు తొలగించిన 26 కులాలకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ తరఫున కోరుచున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, ఎన్.నాగేంద్ర, కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ , పోలిబోయిన శ్రీనివాస్ , మాధవ్ పులగం సుబ్బు ,పుష్పలత , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# ఇందిరమ్మ కమిటీలను ప్రకటించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్..

### పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీలో గుర్తింపు ఉంటుంది..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టం గుర్తిస్తుందని వారిని తగిన విధంగా గౌరవిస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గానికి సంబంధించి 35 మందితో ఇందిరమ్మ కమిటీలను బండి రమేష్ ఆధ్వర్యం లో ప్రకటించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీలో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందన్నారు త్వరలో డివిజన్ నియోజకవర్గం జిల్లాస్థాయి కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు ఈ కమిటీల్లో సీనియార్టీకి సిన్సియార్టీ కి ప్రాధాన్యమిచ్చి పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి అవకాశాలు వస్తాయని ఎవరు నిరుత్సాహపడవద్దన్నారు. అనంతరం గురువారం జరిగిన విమాన దుర్ఘటనలో ప్రణాళి కోల్పోయిన మృతులకు మౌనం పాటించి నివాళులర్పించారు. మూడు నెలల క్రితం జరిగిన యాక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడి కోలుకున్న పార్టీ కార్యకర్త బాబ్జి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రిలీజ్ అయిన రూ లక్ష 75 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య ఏ బి బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూమువేణు, కుక్కల రమేష్, తదితరులు పాల్గొన్నారు..

# మైసమ్మ చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణా రావు

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని గత నాలుగు రోజుల నుంచి ప్రతి డివిజన్లోని అభివృద్ధి కార్యక్రమాలపై పరిశీలన చేస్తున్నారు.. ఈ నేపథ్యంలో శుక్రవారం మూసాపేట్ డివిజన్ లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పై పరిశీలన కొరకు ముందుగా మైసమ్మ చెరువు ప్రాంతాన్ని పరిశీలించి చెరువు వద్ద నాల నిర్మాణం చేసేటప్పుడు రిటర్నింగ్ వాల్ ఎత్తు పెంచి దానిమీద బ్రిడ్జి నిర్మాణం చేయాలని అలాగే రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.. అనంతరం వార్డ్ ఆఫీసు నందు నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధికారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై వినతి పత్రం అందించారు.. ముఖ్యంగా కబీర్ నగర్ నాల కు సంబంధించి పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేసి దానిపై స్లాబ్ నిర్మించాలని అధికారులకు సూచించారు. బాలాజీ స్వర్ణపురి కాలనీలో పక్క కాలనీ వాళ్లు డ్రైనేజ్ ఆపడం వల్ల ఇబ్బంది అవుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురాగా.. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.. నీటి ప్రెజర్ సరిగ్గా రావడంలేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి తెలపగా.. కూకట్ పల్లి నియోజకవర్గంలోని ఎట్టి పరిస్థితుల్లో నీటి సమస్య రాకూడదని లక్షల గ్యాలన్లతో ఎక్కడికక్కడ నీటి ట్యాంకులు నిర్మించుకున్నామని అయినా కూడా నీటి ఇబ్బంది తలెత్తడాన్ని సహించేది లేదని ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీటి ప్రెజర్ పెంచాలని అధికారులకు తెలిపారు.. ముఖ్యంగా వీధిలైట్లు సమస్యను ప్రజలు ఆయన దృష్టికి తీసుకురాగా ఈ సమస్య అతి త్వరలోనే పరిష్కరిస్తామని నియోజకవర్గమంతా కూడా వీధిలైట్లు సమస్య ఉందని ఒక్కొక్కటి పరిష్కరించుకుంటూ వస్తున్నామని తెలిపారు... అలాగే ప్రజల అందించిన సమస్యలను అక్కడ అధికారులకు ఇచ్చి వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని తిరిగి మళ్ళీ సమీక్ష సమావేశంలో ఈ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్.. అన్ని విభాగాల అధికారులు డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాసరావు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 25లోగా 'రైతు భరోసా' జమ

మొదటి పేజీ తరువాయి



ఈ సీజన్‌లో రైతులకు ఎరువులు కొరత లేకుండా చూస్తామని మం త్రి అన్నారు. ఎరువుల షిప్ రాకపోవడం, రెండు కంపెనీలు మూతపడటం వల్ల ఎరువల విషయంలో కొంత కొరత ఉన్నప్పటికీ జూలై వరకు రాష్ట్రంలో ఎలాంటి సమస్య లేదన్నారు. ఆగస్టులో ఎరువు లు అవసరం ఉంటుందని, ఆ నెలలో ఎదురయ్యే కొరతను అధిగమించేందుకు సిఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి నడ్డాతో మాట్లాడామని, కేంద్రానికి లేఖ కూడా రాశామని తెలిపారు. పామాయిల్ పంటకు మినీమం గ్యారెంట్ ప్రైస్ (ఎంజిపి) పాలసీ అమలు చేసేందుకు కేంద్రంపై వత్తిడి తెచ్చేందుకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాలతో పాటు కేరళ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధుల బృందంతో భారత ప్రధాని మోడీని కలుస్తామని తెలిపారు. పామాయిల్ దిగుమతి సుంకం తగ్గించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా భారత ప్రధానికి లేఖ కూడా రాశామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం తదుపరి చర్యలకు ఉపక్రమిస్తుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఆనాటి సాగునీటి ప్రాజెక్టులపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ సబ్ కమిటీలో తాను కూడా ఉన్నానని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తన పేరును ఉటంకించినందున దీనికి సంబంధించిన పూర్తి అధారాలను తాను ఘోష్ కమిషన్‌కు పంపించానని అన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999